RNI: APTEL/2010/36742

న్యూస్ వార్
వార్తా పత్రిక



విలేకరులు కావలెను
తెలుగు భాషపై పట్టు స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన ఉత్సాహవంతులైన
యువత యువకులకు జర్నలిస్ట్‌గా పనిచేసేందుకు సదావకాశం
న్యూస్ వార్ దిన పత్రిక
నూతన ఒరవడి ప్రత్యేక కథనాలతో మీ ముందుకు వస్తున్న న్యూస్‌వార్ దిన పత్రికలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,నియోజకవర్గాలు, మండల కేంద్రాలల్లో వార్తాసేకరణకు విలేకరులు కావలెను ఆసక్తి కలవారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించండి.
94409 91979

నల్లగొండ | epaper.news war.com | ఆదివారం 10, మే 2026 | సంపుటి :16 సంచిక :45 | ఎడిటర్: కృష్ణారావు నటవ | పేజీలు : 4 , వెల.2.00

# డబుల్ ఇంజిన్ సర్కార్‌తో సోనార్ బంగ్లా
# శకం ప్రారంభం

- 'పశ్చిమ బెంగాల్‌కు నేడు ఒక చరిత్రాత్మక ఉదయం
- నేడు దశాబ్దాల దుష్పరిపాలనకు ముగింపు
- పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సువేందు అధికారి
- హాజరైన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, పలువురు కేంద్ర మంత్రులు, ఏన్డీఏ రాష్ట్రాల ముఖ్యమంత్రులు



పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో సీఎంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, పలువురు కేంద్ర మంత్రులు, ఏన్డీఏ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. అయితే, ఈ కార్యక్రమానికి ముందు సువేందు అధికారి ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. స్వాతంత్ర్యం తర్వాత బీజేపీ తొలిసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్‌తో కొత్త శకం ప్రారంభం కాబోతోందని అన్నారు. నేటితో సోనార్ బంగ్లా రోజులు అధికారికంగా మొదలయ్యాయని సువేందు అధికారి పేర్కొన్నారు.

పేజీ 2లో





## తమిళనాడు
## ఎమ్మెల్యేలెవరూ రిసార్ట్‌లో లేరు.. డీకే శివకుమార్

తమిళనాడులో విజయ్ సారథ్యంలోని టీవీకే కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై సందిగ్ధత కొనసాగుతోంది. టీవీకేకు మద్దతు ప్రకటించిన ఐదుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బెంగళూరులోని రిసార్ట్‌కు తరలించారంటూ ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ప్రచారాన్ని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ శనివారంనాడు తోసిపుచ్చారు. ఆ వార్తల్లో ఎంత మాత్రం నిజం లేదని చెప్పారు. 'తమిళనాడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బెంగళూరు వచ్చారనే వార్తల్లో నిజం లేదు.

2

## సంగారెడ్డి సెంట్రల్ జైలు నుంచి బీఆర్ఎస్ నేత క్రిశాంక్ విడుదల

2



కాంగ్రెస్ పార్టీని ప్రశ్నిస్తున్నందుకే తనపై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేస్తున్నారని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ వ్యాఖ్యానించారు. ఈరోజు (శనివారం) ఉదయం కందిలోని సంగారెడ్డి సెంట్రల్ జైల్ నుంచి క్రిశాంక్ విడుదలయ్యారు.

## సీఎం రేవంత్‌కు పొలిటికల్
## స్కోరింగ్ తప్ప స్టేట్ స్కోరింగ్ లేదు

- తుమ్మిడిహెట్టి వద్ద కాంగ్రెస్ తీరు చూస్తే పని తక్కువ.. హడావుడి ఎక్కువ
- తెలంగాణ మంత్రులు రాష్ట్ర పరువు తీస్తున్నారు
- కాంగ్రెస్ అంటేనే కరప్షన్
- మాజీ మంత్రి హరీశ్ రావు

2

కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి విమర్శలు గుప్పించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. తుమ్మిడిహెట్టి వద్ద కాంగ్రెస్ తీరు చూస్తే పని తక్కువ.. హడావుడి ఎక్కువ అన్నట్టుందని వ్యాఖ్యానించారు. ఆనాడు కిరణ్ కుమార్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడే 150 మీటర్లకు ఒప్పందం కుదిరిందని మంత్రి వివేక్ చెబుతున్నారని.. మరి అప్పుడే ఎందుకు ప్రాజెక్ట్ కట్టలేదని ప్రశ్నించారు. తమతో ఒప్పందం లేకుండా పని చేస్తే పనులు వృథా అవుతాయని కిరణ్ కుమార్ రెడ్డికి అప్పటి మహారాష్ట్ర సీఎం పృథ్వీరాజ్ చౌహాన్ లేఖ రాశారని గుర్తుచేశారు. మరోవైపు తుమ్మిడిహెట్టి నుంచి సుందిళ్లకు నీళ్లు వస్తాయని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారన్నారని తెలిపారు.



## వేదికపై 97 ఏళ్ల మాఖన్ లాల్
## కాళ్లు మొక్కిన ప్రధాని మోదీ..

2



పశ్చిమ బెంగాల్‌లో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన ప్రధాని మోదీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పశ్చిమ బెంగాల్ కొత్త ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో వేదికపై 97 ఏళ్ల వృద్ధుడు మాఖన్ లాల్ సర్కార్ పాదాలకు మోదీ నమస్కరించడం చర్చనీయాంశంగా మారింది. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వేదికపై మాఖన్ లాల్ సర్కార్‌ను సన్మానించి, కౌగలించుకున్న ప్రధాని, అనంతరం ఆయన కాళ్లకు నమస్కరించారు.

## ఓటమిని అంగీకరించిన మమతా.. బయో మార్చేశారు..



**కోల్‌కతా:** పశ్చిమబెంగాల్‌లో శనివారం కొత్త ప్రభుత్వం కొలువుదీరిన విషయం తెలిసిందే. తొలిసారి ఆ రాష్ట్రంలో బిజెపి సర్కార్‌ను ఏర్పాటు చేసింది. సువేందు అధికారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. అయితే మాజీ సిఎం మమతా బెనర్జీ ఈ నేపథ్యంలో తన ఓటమిని అంగీకరించారు. ఇటీవల వెలువడిన ఎన్నికల ఫలితాల్లో అవకతవకలు జరిగాయని మమతా ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆమె తన సిఎం పదవికి రాజీనామా చేయనని తేల్చి చెప్పేశారు.

2



## తెలంగాణ నేరాలకు అడ్డాగా మారింది: సబిత


2

## మాజీ ఐపీఎస్ భార్య తనూజ హత్య కేసులో విచారణ వేగవంతం..

విశ్రాంత ఐపీఎస్ వినయ్ రంజన్ రే భార్య తనూజ హత్య కేసు సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. శుక్రవారం తెల్లవారుజామున నేపాలీ గ్యాంగ్ ఆమెను హత్య చేసి బంగారం, నగదుతో ఉడాయిం చింది.



2




## కేంద్రమంత్రి కుమారుడిపై హనీట్రాప్ అస్త్రం

# డబుల్ ఇంజిన్ సర్కార్‌తో సోనార్ బంగ్లా శకం ప్రారంభం

‘పశ్చిమ బెంగాల్‌కు నేడు ఒక చరిత్రాత్మక ఉదయం

నేడు దశాబ్దాల దుష్పరిపాలనకు ముగింపు

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సువేందు అధికారి

హాజరైన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీఏ రాష్ట్రాల ముఖ్యమంత్రులు

కోల్‌కతా: న్యూస్‌వార్ ప్రతినిధి






పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో సీఎంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీఏ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. అయితే, ఈ కార్యక్రమానికి ముందు సువేందు అధికారి ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. స్వాతంత్ర్యం తర్వాత బీజేపీ తొలిసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్‌తో కొత్త శకం ప్రారంభం కాబోతోందని అన్నారు. నేటితో సోనార్ బంగ్లా రోజులు అధికారికంగా మొదలయ్యాయని సువేందు అధికారి పేర్కొన్నారు.‘పశ్చిమ బెంగాల్‌కు నేడు ఒక చరిత్రాత్మక ఉదయం. కోల్‌కతా వస్తున్న దార్శనిక నాయకుడు, ప్రధాని నరేంద్ర మోదీకి ఘనస్వాగతం. స్వాతంత్ర్యం తర్వాత పశ్చిమ బెంగాల్‌లో మొట్టమొదటి బీజేపీ ప్రభుత్వ ప్రమాణ స్వీకారమనేది మన వ్యవస్థాపక పితామహుల కలలను సాకారం చేస్తోంది. నేడు దశాబ్దాల దుష్పరిపాలనకు ముగింపు పలుకుతున్నాం. అభివృద్ధి, శాంతి, శ్రేయస్సులతో కూడిన డబుల్ ఇంజిన్ శకానికి నాంది పలుకుతున్నాం. సోనార్ బంగ్లా శకం అధికారికంగా ప్రారంభమైంది’ అంటూ సువేందు అధికారి పోస్టు పెట్టారు.

## తమిళనాడు ఎమ్మెల్యేలెవరూ రిసార్ట్‌లో లేరు.. డీకే శివకుమార్

బెంగళూరు: న్యూస్‌వార్ ప్రతినిధి

తమిళనాడులో విజయ్ సారథ్యంలోని టీవీకే కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై సందిగ్ధత కొనసాగుతోంది. టీవీకేకు మద్దతు ప్రకటించిన ఐదుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బెంగళూరులోని రిసార్ట్‌కు తరలించారంటూ ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ప్రచారాన్ని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ శనివారంనాడు తోసిపుచ్చారు. ఆ వార్తల్లో ఎంత మాత్రం నిజం లేదని చెప్పారు.‘తమిళనాడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బెంగళూరు వచ్చారనే వార్తల్లో నిజం లేదు. పార్టీ ఆదేశాలను పాటించడమే నాపని. తమిళనాడు అంశం గురించి నాకు తెలియదు’ అని మీడియాకు శివకుమార్ తెలిపారు. ప్రైవేటు రిసార్ట్‌కు ఎమ్మెల్యేలు వచ్చారా అని అడిగినప్పుడు ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా రిసార్ట్‌కు రాలేదని అన్నారు. అలాంటి సమాచారం ఏదీ తనవద్ద లేదని, ఉంటే తప్పనిసరిగా చెబుతానని చెప్పారు. రినొవేషన్ పనులు జరుగుతున్నందున రిసార్ట్‌ను మూసివేసినట్టు తెలిపారు. తమిళనాడు ఎమ్మెల్యేలు హైదరాబాద్ వెళ్లినట్టు కొందరు, బెంగళూరు వచ్చినట్టు కొందరు చెబుతున్నారని, ఈ వార్తలు తాను కూడా పేపరులోనే చూశానని చెప్పారు. పార్టీ అధిష్టానం ఏదైనా అదేశాలు ఇస్తే వాటిని తాను పాటిస్తానని తెలిపారు. అయితే ఇంతవరకూ హైకమాండ్ తనను సంప్రదించలేదని వివరించారు.కాంగ్రెస్ మేనిఫెస్టో, ప్రచారం కోసం మాత్రమే పార్టీ ఆదేశాలతో తాను తమిళనాడు వెళ్లానని, ఆ తర్వాత నుంచి తనకు ఎలాంటి సమాచారం లేదని డీకే తెలిపారు. తమిళనాడులో వేగంగా మారుతున్న రాజకీయ పరిణామాల గురించి తనకు తెలియదని చెప్పారు. పుదుచ్చేరి వెళ్లడంపై అడిగినప్పుడు, చాలాకాలంగా అక్కడి శనీశ్వర ఆలయానికి తాను వెళ్లలేదని, దాంతో ఆ ఆలయాన్ని దర్శించానని చెప్పారు. కేరళం ముఖ్యమంత్రి ఎంపిక అంశంపై అడిగినప్పుడు, నాయకులతో సంప్రదింపులు సాగుతున్నాయని, ఆ తర్వాతే పార్టీ అధిష్టానం ఒక నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.

## సీఎం రేవంత్‌కు పొలిటికల్ స్కోరింగ్ తప్ప స్టేట్ స్కోరింగ్ లేదు

తుమ్మిడిహెట్టి వద్ద కాంగ్రెస్ తీరు చూస్తే

పని తక్కువ.. హడావుడి ఎక్కువ

తెలంగాణ మంత్రులు రాష్ట్ర పరువు తీస్తున్నారని

కాంగ్రెస్ అంటేనే కరప్షన్

మాజీ మంత్రి హరీశ్ రావు

సిద్దిపేట, న్యూస్‌వార్ ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి విమర్శలు గుప్పించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. తుమ్మిడిహెట్టి వద్ద కాంగ్రెస్ తీరు చూస్తే పని తక్కువ.. హడావుడి ఎక్కువ అన్నట్టుందని వ్యాఖ్యానించారు. ఆనాడు కిరణ్ కుమార్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడే 150 మీటర్లకు ఒప్పందం కుదిరిందని మంత్రి వివేక్ చెబుతున్నారని.. మరి అప్పుడే ఎందుకు ప్రాజెక్ట్ కట్టలేదని ప్రశ్నించారు. తమతో ఒప్పందం లేకుండా పని చేస్తే పనులు వృథా అవుతాయని కిరణ్ కుమార్ రెడ్డికి అప్పటి మహారాష్ట్ర సీఎం పృథ్వీరాజ్ చౌహాన్ లేఖ రాశారని గుర్తుచేశారు.తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ కడితే ఎల్లంపల్లి వరకు గ్రావిటీ ద్వారా నీళ్లు వస్తాయని మంత్రి జూపల్లి కృష్ణారావు అంటున్నారని.. మరోవైపు తుమ్మిడిహెట్టి నుంచి సుందిళ్లకు నీళ్లు వస్తాయని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారన్నారని మాజీ మంత్రి తెలిపారు. ఇంతకీ ఎవరు చెప్పింది కరెక్ట్ అని నిలదీశారు. తెలంగాణ మంత్రులు రాష్ట్ర పరువు తీస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి పొలిటికల్ స్కోరింగ్ తప్ప స్టేట్ స్కోరింగ్ లేదని విమర్శించారు. కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడిన నెల రోజులకే మహారాష్ట్రకు తానే వెళ్లి మాట్లాడినట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్ల అయినా మహారాష్ట్రతో మాట్లాడటం లేదని అన్నారు. ఆనాడు కేంద్రంలో, మహారాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నా తుమ్మిడిహెట్టికి ఒప్పించలేదని హరీశ్ విమర్శించారు. కాంగ్రెస్ హయాంలోని రూ.17 వేల కోట్లు ఉన్న తుమ్మిడిహెట్టి ప్రాజెక్ట్ రూ.40 వేల కోట్లకు చేరిందన్నారు. కాంగ్రెస్ అవినీతి గురించి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అంటేనే కరప్షన్ అని ఆరోపించారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్ట్‌కు ఇప్పటికే రూ.11 వేల కోట్లు ఖర్చు చేసినట్లు సీఎం చెబుతున్నారని మాజీ మంత్రి అన్నారు. ఇది జలయజ్ఞం కాదు.. ధనయజ్ఞం అన్న రేవంత్ రెడ్డి ఇప్పుడు ఊసరవెల్లి లెక్క మాట మారుస్తున్నారని మండిపడ్డారు. 30 నెలల్లో మేడిగడ్డలో మూడు పిల్లర్లను మరమ్మతు చేయడం చేతకాలేదని విమర్శించారు. ఇప్పటికే మేడిగడ్డ వద్ద 6400 క్యూసెక్కుల నీళ్లు కిందకు వెళ్తున్నాయని చెప్పారు. మేడిగడ్డ మరమ్మతు చేస్తే కేసీఆర్‌కు ఎక్కడ పేరు వస్తుందో అని తుమ్మిడిహెడ్డి డ్రామా ఆడుతున్నారని హరీశ్ ఆరోపించారు. ఎల్ నినో కరువు వస్తుందని దేశం అంతా చెబుతోందని.. కరువు కారు చీకటిలో వెలుగు దివ్వె కాళేశ్వరం ప్రాజెక్ట్ అని అన్నారు. కాళేశ్వరాన్ని తక్కువ చేస్తే అక్కడ కొలువైన ముక్తేశ్వరుడు తగిన బుద్ధి చెబుతాడని హెచ్చరించారు. డ్రామాలు కట్టిపెట్టి మేడిగడ్డ మూడు పిల్లర్లు రిపేర్ చేయాలని డిమాండ్ చేశారు.దేశంలో అత్యధికంగా ఎస్సీ ఎస్టీ కేసులు, ఆడపిల్లల మిస్సింగ్ కేసులు తెలంగాణలో నమోదవుతున్నాయని కేంద్రం నివేదిక ఇచ్చిందని హరీశ్ రావు అన్నారు. ఒకప్పుడు లా అండ్ ఆర్డర్‌లో తెలంగాణ నంబర్ వన్ అని కేంద్రమే అనేక సార్లు చెప్పిందని గుర్తుచేశారు. రాష్ట్రంలో రాజకీయ వేధింపులకు పోలీసులను వాడుకుంటున్నారన్నారు. హోం మంత్రిగా రేవంత్ రెడ్డి అట్టర్ ఫ్లాప్ అంటూ మాజీ మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యానించారు.

## సంగారెడ్డి సెంట్రల్ జైలు నుంచి బీఆర్ఎస్ నేత క్రిశాంక్ విడుదల

సంగారెడ్డి, న్యూస్‌వార్ ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీని ప్రశ్నిస్తున్నందుకే తనపై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేస్తున్నారని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ వ్యాఖ్యానించారు. ఈరోజు(శనివారం) ఉదయం కందిలోని సంగారెడ్డి సెంట్రల్ జైల్ నుంచి క్రిశాంక్ విడుదలయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్ని కేసులు పెట్టినా ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. గతంలో హైదరాబాద్ ఏటీఎం కాద్ద కాల్పులు జరిపి దొంగలు పారిపోయారని, కరీంనగర్ జ్యువెలరీ షాపులో దొంగలు కాల్పులు జరిపి నగలు ఎత్తుకెళ్లారని అన్నారు.సీపీ సుమతికి అర్ధరాత్రి రక్షణ లేకుండా పోయిందని క్రిశాంక్ అన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ క్వార్టర్స్‌లోనే రక్షణ లేదని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలపై కాకుండా శాంతి భద్రతలపై దృష్టి సారించాలని హితవుపలికారు. మీడియా వాళ్లతో కూడా మాట్లాడితే ఎందుకు మాట్లాడావని అడుగుతున్నారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమ ఫోన్లు ట్యాపింగ్, వైఫై హ్యాకింగ్ చేస్తుందన్న అనుమానం కలుగుతోందని క్రిశాంక్ పేర్కొన్నారు.



## వేదికపై 97 ఏళ్ల మాఖన్ లాల్ కాళ్లు మొక్కిన ప్రధాని మోదీ..

కోల్‌కతా: న్యూస్‌వార్ ప్రతినిధి

పశ్చిమ బెంగాల్‌లో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన ప్రధాని మోదీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పశ్చిమ బెంగాల్ కొత్త ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో వేదికపై 97 ఏళ్ల వృద్ధుడు మాఖన్ లాల్ సర్కార్ పాదాలకు మోదీ నమస్కరించడం చర్చనీయాంశంగా మారింది. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వేదికపై మాఖన్ లాల్ సర్కార్‌ను సన్మానించి, కౌగలించుకున్న ప్రధాని, అనంతరం ఆయన కాళ్లకు నమస్కరించారు. బెంగాల్‌లోని సిలిగురికి చెందిన మాఖన్ లాల్ సర్కార్ బీజేపీ సీనియర్ నాయకుడు. ఆయన భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడైన శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి సన్నిహితుడిగా మెలిగారు. ఆయనకు సహాయకుడిగా పని చేశారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మరణానంతరం జరిగిన అంతిమ యాత్రలో కూడా మాఖన్ లాల్ పాల్గొన్నారని బెంగాల్ బీజేపీ అధ్యక్షుడు సమిక్ భట్టాచార్య తెలిపారు.అలాగే, కాంగ్రెస్ పాలన సమయంలో దేశభక్తి గీతం పాడినందుకు ఢిల్లీ పోలీసులు మాఖన్ లాల్ సర్కార్‌ను అరెస్టు చేసిన సంఘటనను కూడా బీజేపీ నేతలు గుర్తు చేసుకుం న్నారు. కోర్టులో క్షమాపణ చెప్పడానికి కూడా మాఖన్ లాల్ నిరాకరించారట. కోర్టులో కూడా అదే పాటను మళ్లీ పాడారట. దీంతో న్యాయమూర్తి.. మాఖన్ లాల్ తిరుగు ప్రయాణ ఖర్చులకు అవసరమైన వంద రూపాయలు ఇవ్వాలని ఆదేశించారట. బెంగాల్‌లో తొలిసారి బీజేపీ అధికారంలోకి రావడంతో ఆ సీనియర్ నాయకుడికి బీజేపీ నేతలు తగిన గౌరవం కల్పించారు.

## తెలంగాణ నేరాలకు అడ్డాగా మారింది: సబితా

హైదరాబాద్: న్యూస్‌వార్ ప్రతినిధి

తెలంగాణలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని బిఆర్ఎస్ మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. మాజీ సిఎం కెసిఆర్ పదేండ్ల పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో ప్రగతి సాధించి ందని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్ లో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. బిఆర్ ఎస్ హయాంలో తెలంగాణ పోలీసులు దేశంలోనే నంబర్ వన్ అని కొనియాడారు. కానీ ఇప్పుడు తెలంగాణ పోలీసులు దేశంలోనే వెనుకంజలో ఉన్నారని విమర్శించారు. శాంతి భద్రతలను విస్మరిస్తే రాష్ట్రం అధోగతేనని, ప్రతిపక్షంలో ఉన్న వారికి రాజకీయ వేధింపులు ఉన్నాయని మండిపడ్డారు. లా అండ్ ఆర్డర్ కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని, ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రే హోం మంత్రి అని సబితా పేర్కొన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఏం సమీక్షలు చేస్తున్నారు? అని ప్రశ్నించారు. హోం శాఖ తప్ప అన్ని సమీక్షలు జరుగుతున్నాయని, హోంశాఖకు సంబంధించి కెసిఆర్ సంస్కరణలు తెచ్చారని తెలియజేశారు. హైదరాబాద్ లో 12 లక్షల సిసి కెమెరాలు ఉన్నాయని చెప్పారు. అవన్నీ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచే మానిటరింగ్ చేయొచ్చనని, కానీ ఇవాళ ఎలాంటి మానిటరింగ్ జరగడం లేదని ధ్వజమెత్తారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత పట్టపగలే హత్యలు జరుగుతున్నాయని, శుక్రవారం మాజీ ఐఫిఎస్ అధికారి భార్య హత్య జరగడం బాధాకరం అని అన్నారు. అదే స్థానంలో ఒక సాధారణ మహిళ ఉండి ఉంటే ఏం జరిగేది? అని ప్రశ్నించారు. ఎన్ సిఆర్ బి రిపోర్టు ఆందోళన కలిగిస్తోందని, తెలంగాణ నేరాలకు అడ్డాగా మారిందని నివేదిక తేల్చి చెప్పిందని అన్నారు. దేశమంతా క్రైం తగ్గుముఖం పడితే తెలంగాణలో పెరిగిందని, తెలంగాణలో 18.07 శాతం నేరాలు పెరిగాయని, కుప్పకూలిన శాంతి భద్రతలకు ఇది నిదర్శనం అని సబితా ఇంద్రా రెడ్డి ఎద్దేవా చేశారు.

## కేంద్రమంత్రి కుమారుడిపై హనీట్రాప్ అస్త్రం

హైదరాబాద్: కేంద్రమంత్రి కుమారుడిని లక్ష్యంగా చేసుకొని జరిగిన హనీట్రాప్, ఎక్స్టార్షన్ (వసూళ్ల) ప్రయత్నం ఇప్పుడు సంచలనంగా మారింది. ఈ వ్యవహారానికి సంబంధించిన ప్రధానాంశాలు ఇలా ఉన్నాయి. “కోర్టు” సినిమా కథను ఆదర్శంగా తీసుకొని లేని “పోక్సో” కేసు ఆపాదించి కేంద్ర మంత్రి కొడుకును బ్లాక్ మెయిల్ చేసే కుట్ర బయట పడింది. ఒక మహిళ తన కూతురిని అడ్డుపెట్టుకొని కేంద్రమంత్రి కుమారుడిని హనీట్రాప్‌లోకి దించే ప్రయత్నం చేసింది. పక్కా పథకం ప్రకారం వ్యవహరించిన సదరు మహిళ, ఆ తర్వాత భారీగా డబ్బులు డిమాండ్ చేస్తూ బ్లాక్‌మెయిల్‌కు దిగింది. ఈ వేధింపులు, బెదిరింపులు ఎక్కువ కావడంతో కేంద్ర మంత్రి కుమారుడు సదరు మహిళపై కరీంనగర్‌లో ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుమారు రెండు నుండి మూడు కోట్ల రూపాయలు వసూలు చేయాలని, తనను లొంగదీసుకోవాలని చూస్తున్నారని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. మైనర్ అమ్మాయిని వేధించారని “పోక్సో” కేసు పెడతా అంటూ మీడియా ద్వారా రచ్చ చేస్తూ భయాందోళనకు గురిచేసే ప్రయత్నం చేస్తోంది. డబ్బులు ఆశించిన మేరకు రాకపోవడంతో, సదరు మహిళ మీడియాను ఆశ్రయించి ఈ వ్యవహారాన్ని వివాదాస్పదం చేస్తోంది. కేవలం రాజకీయంగా, ఆర్థికంగా ప్రయోజనం పొందేందుకే ఈ హనీట్రాప్ డ్రామా ఆడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఈ వ్యవహారం పోలీసుల దర్యాప్తులో ఉంది. ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు ఈ “చలాకీ” మహిళా కార్యకలాపాలతో పాటు గతంలో ఆమె ఎలాంటి నేరాలకు పాల్పడింది అనే కోణంలో విచారణ జరుపుతున్నారు.

## మాజీ ఐపీఎస్ భార్య తనూజ హత్య కేసులో విచారణ వేగవంతం..

హైదరాబాద్: న్యూస్‌వార్ ప్రతినిధి

విశ్రాంత ఐపీఎస్ వినయ్ రంజన్ రే భార్య తనూజ హత్య కేసు సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. శుక్రవారం తెల్లవారుజామున నేపాలీ గ్యాంగ్ ఆమెను హత్య చేసి బంగారం, నగదుతో ఉడాయించింది. ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు విచారణను వేగవంతం చేశారు. తనూజను హత్య చేసి పారిపోయిన పని మనిషి కల్పన అండ్ గ్యాంగ్ కోసం 10 బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలను ముమ్మరం చేశారు.ఇప్పటికే నేపాల్‌తో పాటు ముంబై, లక్నో, ఢిల్లీకి పోలీసు బృందాలు చేరుకున్నాయి. పని మనిషి కల్పన చరిత్రపై పోలీసులు ఆరా తీస్తున్నారు. గతంలో లక్నోలో కల్పన పని చేసిన ఇంటికి వెళ్లి ఆమె గురించి యజమానులను ప్రశ్నించారు. అయితే, తమ ఇంట్లోనూ భారీగా బంగారం, వెండి, నగదు మాయమైనట్లు పోలీసులకు వారు తెలిపారు. కల్పనతో ఉన్న ఇద్దరు యువకుల గురించీ కూపీ లాగుతున్నారు. హత్య అనంతరం ముగ్గురు నిందితులు నాంపల్లిలో తెలంగాణ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కి పారిపోయినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.మాజీ ఐపీఎస్ ఇల్లు, నాంపల్లి రైల్వేస్టేషన్ సీసీటీవీ ఫుటేజీని స్వాధీనం చేసుకున్నారు. వాటి ఆధారంగా నిందితుల కోసం గాలిస్తున్నారు. ఇవాళ (శనివారం) జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో తనూజ అంత్యక్రియలు జరగనున్నాయి. మాజీ ఐపీఎస్ వినయ్ రంజన్ రే భార్య మృతదేహానికి తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ సహా పలువురు ఉన్నతాధికారులు నివాళులు అర్పించారు.

## ప్రాపర్టీ టాక్స్ విషయంలో పాత విధానాన్ని కొనసాగిస్తున్నాం: మంత్రి నారాయణ

విశాఖపట్నం

వీఎంఆర్డీఏ కార్యాలయంలో మాస్టర్ ప్లాన్‌పై పురపాలక శాఖ మంత్రి నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. నగరం అభివృద్ధి చెందాలంటే మాస్టర్ ప్లాన్ అవసరమని ఆయన తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించామమని మంత్రి వెల్లడించారు.‘నగరం అభివృద్ధి చెందాలి అంటే మాస్టర్ ప్లాన్ అవసరం. 6,836 చదరపు కి.మీ పరిధిలో వీఎంఆర్డీఏ ఉంది. 4,387.36 చదరపు కిలోమీటర్ల పరిధిలో మాస్టర్ ప్లాన్ సిద్ధమైంది. మిగిలిన ప్రాంతంలో రానున్న అక్టోబర్ నెలకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తాం. వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్‌పై వచ్చిన వినతులపై సమీక్షలో చర్చ జరిపాం. ఎమ్మెల్యేలు తీసుకువచ్చిన వినతులు 90 శాతం పైగా పరిష్కారం చూపాం. 2021లో రూపొందించిన మాస్టర్ ప్లాన్‌ను రీవిజిట్ చేయాలని ప్రజా ప్రతినిధులు సీఎంను కోరారు. దీనిపై భారీ ఎత్తున అభ్యంతరాలు వచ్చాయి. తొలుత 3720 అభ్యంతరాలు రాగా రెండవ సారి 1236 అభ్యంతరాలు వచ్చాయి. సమీక్షకు హాజరుకాని ఎమ్మెల్యేలతో చర్చించి మాస్టర్ ప్లాన్ ప్రకటిస్తాం’ అని మంత్రి నారాయణ తెలిపారు.‘హైదరాబాద్



తరహాలో విశాఖలో సెమి రింగ్ రోడ్డు నిర్మించాలని సీఎం చంద్రబాబు ప్రతిపాదించారు. రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కి.మీ మేర సెమి రింగ్ రోడ్డు నిర్మాణం. ఈనెల చివరికి సెమి రింగ్ రోడ్డు డీపీఆర్ సిద్ధం అవుతుంది. అలానే భోగాపురం విమానాశ్రయంకు బీచ్ కారిడార్ ప్రతిపాదన ఉంది. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో ఎస్టీపీలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రాపర్టీ టాక్స్ విషయంలో పాత విధానాన్ని కొనసాగిస్తున్నాం’ అని మంత్రి నారాయణ వెల్లడించారు.

న్యూస్ వార్
వార్తా పత్రిక

సంపాదకీయం...

# కొత్త ఆశలు, సరికొత్త సవాళ్లు

పెళ్లి సుబ్బి సావుకొచ్చింది' అన్నట్టుంది తెలంగాణలో భారత్ రాష్ట్ర సమితి –(బిఆర్ఎస్) పరిస్థితి! ఎక్కడో బెంగాల్‌లో బిజెపి విజయదుందుభి మోగిస్తే.. రేపది తెలంగాణలో ఆ పార్టీ ఉప్పెనలా విరుచుకుపడటానికి, మనుగడ కోసం తాను ఇప్పట్నుంచే లేచి గోచీ బిగదీయాల్సి రావడానికి ఉన్న లంకె వారికి బోధపడటం లేదు. ప్రత్యర్థిని అదిమిపెట్టి, ఇద్దరిట్లో ఎవరో ఒకరు నిలువెత్తు ఎదిగితే గాని వచ్చే ఎన్నికల్లో పాలక కాంగ్రెస్ పక్షాన్ని కొట్టలేరు. నిమ్మళంగా కూచునే పరిస్థితి అయితే ఇద్దరికీ లేదు. బిఆర్ఎస్ అయినా, బిజెపి అయినా 'వర్క్‌ఫ్రమ్ హోమ్/ ఫామ్ హౌజ్' అంటే సాగే కాలం కాదన్నది తేటతెల్లం. సోషల్ మీడియా వేదికల నుంచే ఆపరేట్ చేస్తామంటే పప్పులు ఉడికేలా లేవు, పబ్బం గడిచేలా లేదు! బిజెపి –బిఆర్ఎస్‌లది నువ్వా–నేనా పరిస్థితే! అయిదు రాష్ట్రాల అసెంబ్లీల ఎన్నికల ఫలితాల తర్వాత దేశంలో రాజకీయ వాతావరణం స్పష్టమవుతోంది. కాంగ్రెస్‌ను, దాన్ని అల్లుకొని ఉన్న 'ఇండియా కూటమి' ప్రాంతీయ శక్తుల్ని ఎక్కడికక్కడ కకావికలు చేస్తున్న బిజెపి అగ్రనాయకత్వానికి ఇక తెలంగాణే తదుపరి లక్ష్యం. టివి డిబేట్ చర్చకు వెళ్లినపుడు, మాడరేటర్ నన్నడిగిన ఈ ప్రశ్న సహజంగానే రాజకీయ వర్గాల్లో తిరుగుతూ ఉంటుంది. ప్రత్యక్షంగా లేకపోయినా పరోక్షంగా ప్రభావం ఉంటుందన్నది కాదనలేని సత్యం. ఎన్నికలు జరిగిన అయిదు రాష్ట్రాల అసెంబ్లీలకు గాను పెద్ద రాష్ట్రాలైన పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళలో ప్రజా వ్యతిరేకత ప్రభుత్వాలనే మార్చింది. అంటే, అది ప్రజా వ్యతిరేకత వల్ల సహజ పరిణామంగా జరిగిందా? వేర్వేరు ప్రభావాలు దానికి తోడయ్యాయా? అన్నది గమనించాలి. ఒక్కో చోట ఒక్కో పరిస్థితి కళ్లకు కట్టింది! పాలక పక్షాలను దించేసిన ప్రభుత్వ వ్యతిరేకత మూడు చోట్ల కామన్‌గా ఉన్నా, మూడు భిన్నమైన పార్టీలు/ కూటములకు ప్రజలు పట్టం కట్టారు. వేర్వేరు అంశాలు అందుకు కారణమయ్యాయి. మూడు పర్యాయాలు అధికారంలో ఉన్న మమతా బెనర్జీ (టిఎంసి)ని దించేసిన బెంగాల్‌లో బిజెపి తొలిసారి అధికారంలోకి వస్తే, వరుస రెండు దఫాలు అధికారంలో ఉన్న లెఫ్ట్ ఫ్రంట్ (ఎల్‌డిఎఫ్) కూటమిని దించి, కేరళలో సంప్రదాయంగా గెలిచే ప్రత్యామ్నాయ కూటమి (యుడిఎఫ్) మళ్లీ అధికారంలోకి వచ్చింది. మారుపేరు తమిళనాట దశాబ్దాలుగా ప్రత్యర్థులైన ద్రవిడ పార్టీల నేతృత్వంలోని పాలక డిఎంకె కూటమి, విపక్ష ఎఐఎడిఎంకె కూటమిని కాదని ప్రజలు సినీ కెరటంలా వచ్చిన హీరో విజయ్ కొత్తపార్టీ టివికెకు పట్టం గట్టారు. ఈ ఎన్నికల్లో జాతీయ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్ సాధించిన ఫలితాల ప్రభావం తెలంగాణ మీద కూడా ఉంటుంది. 2014 లో రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత వరుసగా దాదాపు పదేళ్లు బిఆర్ఎస్ (అంతకు ముందు టిఆర్ఎస్) పాలిస్తే, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపుతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన విషయం తెలిసిందే! ఆ వెంటనే జరిగిన లోక్‌సభ (2024) ఎన్నికల్లో బిజెపి 8/17 స్థానాల్లో గెలిచి సంచలనం సృష్టించింది. పదేళ్లు పాలించిన బిఆర్ఎస్‌కు ఒక సీటు కూడా రాలేదు. తర్వాత జరిగిన రెండు అసెంబ్లీ ఉప ఎన్నికల్లోనూ తన స్థానాలను బిఆర్ఎస్ కోల్పోయింది. ఇపుడు పుంజుకునే ప్రయాసలో ఉంది. ఈ పరిస్థితుల్లోనే, మరో రెండున్నర సంవత్సరాలకు జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలోకి రావాలన్నది బిజెపి లక్ష్యం. అందుకోసం వ్యూహాత్మకంగా అడుగులు వేయడానికి తాజా అయిదు రాష్ట్రాల అసెంబ్లీల ఫలితాలు బిజెపికి ఒక బూస్టింగ్! పద్ధతులపై విమర్శలెలా ఉన్నా.. దేశంలో అప్రతిహతంగా విస్తరిస్తున్న బిజెపి తదుపరి లక్ష్యం తెలంగాణగా కనిపిస్తోంది. పార్టీ నాయకులు కొంతమంది ఆ మాట నేరుగా అంటున్నా అందుకు అధినాయకత్వ కార్యాచరణ ఎలా ఉండబోతుంది? అన్నదే ఆసక్తికరం! ముఖ్యంగా అయిదు రాష్ట్రాల అసెంబ్లీల ఎన్నికల తాజా ఫలితాల తర్వాత పార్టీ నాయకత్వం రెట్టించిన ఉత్సాహంతో ఉంది. కొరకరాని కొయ్యలా ఉన్న దీదీ మమతా బెనర్జీనే దించేసి, పశ్చిమ బెంగాల్‌నే కమ్మేసిన తర్వాత సానుకూలంగా ఉన్న తెలంగాణలో ఇంకా వైఫల్యమెందుకు? అన్నది బిజెపి అగ్రనాయకత్వపు ప్రశ్న. రాష్ట్ర నాయకత్వం పనితీరు మీద ఢిల్లీ నాయకత్వానికి పెద్దగా సంతృప్తి లేదనేది పలుమార్లు వెల్లడయింది. పార్టీ అంతర్గత భేటీలో అగ్రనేత ఇటీవల చేసిన తాజా వ్యాఖ్య అందుకు నిలువెత్తు నిదర్శనం. 'మీలో ఎంత మంది, ఎంత కాలం పాటు పార్టీలో ఉంటారో..? ఉన్నంత కాలమైనా కలిసికట్టుగా, ఐక్యంగా ఉండండి!' అని కాస్త కరువు, బెదిరింపు మేళవించిన స్వరంతో అన్నారంటే పరిస్థితి తీవ్రతను ఇట్టే అర్థం చేసుకోవచ్చు. 'మేమంతా ఐక్యంగానే ఉన్నాం, మాలో ఏ విభేదాలు లేవు' అని ఉమ్మడిగా, బహిరంగంగా ఒక ప్రకటన కూడా చేయలేనంత విభేదాలు పార్టీ రాష్ట్ర నాయకుల మధ్య ఉన్నాయి. ముఖ్యుల్లో ఒకరంటే మరొకరికి గిట్టదు. పాత తరం నాయకులకు కొత్తగా పార్టీలోకి వచ్చి స్థిరపడాలనుకుంటున్న నాయకులకి మధ్య స్పర్ధ బహిరంగ రహస్యమే! హైదరాబాద్ మహానగర ఎన్నికల్లో మూడో వంతు స్థానాలు గెలిచి కొత్త ఆశలు రేపినా.. ప్రజాభిమానం చూరగొన్నది లేదు, పార్టీ బలోపేతం కాలేదు. లోక్‌సభ సీట్లు లభిస్తున్నా రాష్ట్రమంతటా సంస్థాగతంగా పార్టీ బలపడటం లేదనే భావన ఉంది. ఉత్తర తెలంగాణలో క్రమంగా బలపడుతున్నా ఖమ్మం, నల్గొండ, రంగారెడ్డి వంటి జిల్లాల్లో ఎదగడం లేదు. ఈ విషయాల్లో అధినాయకత్వం కొత్తగా ఏం టాస్క్ ఇస్తుంది? లోగడ ప్రచారం జరిగినట్టు ఇతర పార్టీల నుంచి ముఖ్య నేతలు ఎవరినైనా బిజెపిలోకి లాగుతుందా? పాత– కొత్త మధ్య సయోధ్య కుదురుస్తుందా? ఇవన్నీ ఇప్పుడు మళ్లీ చర్చకు వస్తున్నాయి. రైతు డిస్కం ఎవరి కోసం? మునివేళ్లపై నిలవాల్సిందే.. బిజెపి జోరు పెంచితే మొదట అప్రమత్తమై, సన్నద్ధం కావాల్సింది బిఆర్ఎస్ పార్టీయే! తిరిగి అధికారంలోకి రావాలంటే పూర్తిస్థాయిలో, ఉద్యమ స్ఫూర్తితో పనిచేస్తే తప్ప ఫలితాలు సాధించడం కష్టం. తమిళనాడు ఫలితం నుంచి పాఠం నేర్చుకోవాల్సి ఉంటుంది. 2016లో అనూహ్యంగా, సంప్రదాయంగా వస్తున్న ప్రత్యామ్నాయ ఎంపికకు భిన్నంగా జయలలిత నేతృత్వంలోని ఎఐఎడిఎంకె అధికారం నిలబెట్టుకుంది. 1984లో ఎంజి రామచంద్రన్ తర్వాత అది రికార్డు. 2016 చివర్లో జయలలిత మరణం తర్వాత జరిగిన ఏ ఎన్నికల్లోనూ ఎఐఎడిఎంకె పార్టీ/కూటమి గెలువలేదు. పార్టీగా బలహీనపడుతూ వచ్చింది. నిన్నటి ఎన్నికల్లో సిఎం స్టాలిన్ నేతృత్వంలోని డిఎంకె కూటమిని ప్రజలు వ్యతిరేకించినా విపక్ష ఎఐఎడిఎంకె –బిజెపి కూటమిని ఎంచుకోలేదు. కొత్త శక్తిగా వచ్చి, అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేసిన సినీతార విజయ్ పార్టీ టివికెకు పట్టం కట్టారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే సంపూర్ణ మెజారిటీ దక్కకపోయినా ఇపుడు ఆయనే ముఖ్యమంత్రి అయ్యే పరిస్థితి. 'రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర లేదు, పదేళ్లు వాళ్లను, అయిదేళ్లు వీళ్లను చూశారు, మోసపోయారు. ఒకసారి మాకు అవకాశం ఇవ్వండి, కేంద్రంలో –రాష్ట్రంలో మేమే ఉంటాం, 'డబుల్ ఇంజన్ సర్కార్'తో అభివృద్ధి, తెలంగాణ ఆకాంక్షలు తీరుతాయి' అనే ప్రచారంతో బిజెపి విస్తరిస్తే అది రాజకీయంగా బిఆర్ఎస్‌కు సంకట పరిస్థితే! పదేళ్ల అధికారం తర్వాత 2023 లో ఓటమి ఎదురై, 39 స్థానాలతో గౌరవప్రదమైన ప్రతిపక్ష హోదా లభించినా ఆ స్థాయిలో పనిచేయటం లేదనే విమర్శ ఉంది. 'అసెంబ్లీకే రాని విపక్షనేతకు జీతం ఎందుకు?' అని సిఎం ప్రశ్నిస్తున్నారు. పది మంది పార్టీ మారిన ఎంఎల్ఎలు 'సాంకేతికంగా'నే పార్టీ తో ఉన్నారు. 2024 లోక్‌సభ, తర్వాతి సికింద్రాబాద్ కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటమి తర్వాత పంచాయతీ ఎన్నికల్లోనూ ఎన్నదగిన ఫలితాలు రాలేదు. స్థానిక నాయకత్వం పోరు– పట్టుదల కారణంగానే ఆ మాత్రం స్థానాలయినా దక్కాయనే భావన జనంలో ఉంది. పార్టీకి దూరమైన కవిత పలు విషయాల్లో బిఆర్ఎస్ నాయకత్వంపై ఘాటైన విమర్శలు చేయడమే కాకుండా సొంతంగా రాజకీయ పార్టీని స్థాపించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన కెసిఆర్ తనయుడు కెటిఆర్ సానుకూలత కోసం పార్టీ మరో ముఖ్యనాయకుడు హరీశ్‌రావుకు ప్రాధాన్యత తగ్గిస్తున్నారనే భావన పార్టీ శ్రేణుల్లో, బయటా బలంగా ఉంది. ఆ భావన హరీశ్‌రావుకు కూడా కలిగితే, కలిగి– పెరిగితే... పార్టీకి ప్రమాదమే! పాలకపక్షానికీ పాఠం ఉంది ఎన్ని కథనాలు (న్యారెటివ్స్) వినిపించినా, మరెన్ని వ్యూహాలు రచించినా ప్రజల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకోకుండా పాలిస్తే గద్దె దింపడానికి వారు సిద్ధంగా ఉంటారనే పాఠం తెలంగాణలో పాలక కాంగ్రెస్ నేర్చుకోవాల్సి ఉంది. ప్రత్యేక పరిస్థితుల్లో ప్రభుత్వాలు నిలబడ్డ పుదుచ్చేరి, అసోం లను మినహాయిస్తే మిగతా మూడు, తమిళనాడు, పశ్చిమబెంగాల్, కేరళ రాష్ట్రాల్లోనూ ప్రజలు చెప్పిన పాఠమదే! షీలా దీక్షిత్ (ఢిల్లీ), డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి (ఉమ్మడి ఎపి). తరుణ్ గగోయ్ (అసోం) ల తర్వాత మరే కాంగ్రెస్ ప్రభుత్వం వరుసగా మరోమారు ఎన్నిక కాలేదు.

# గవర్నెన్స్‌లో స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ ముఖ్యం

### ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోవడం సరికాదు

### సిఎస్ నుంచి మండలస్థాయి వరకు ఫైళ్ల క్లీయరెన్స్ వేగం పెంచాలి

### ఆన్‌లైన్ ఫైలింగ్ అన్నది పూర్తిగా అందుబాటులోకి రావాలి


### మాన్యువల్ ఫైలింగ్ విధానం తుడిచిపెట్టుకు పోవాలి

### టెక్నాలజీతో పోటీపడి ముందుకు సాగాలి

### రెండోరోజు కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు కీలక సూచనలు

**అమరావతి,**

స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్‌లో ఫైళ్ల క్లియరెన్స్ అనేది అతి ముఖ్యమైన అంశమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సీఎస్, సెక్రటరీలు, హెచ్‌వోడీలు మొదలుకొని.. మండల స్థాయి వరకు ఫైళ్ల క్లియరెన్సులో వేగం పెంచాలని ఆదేశించారు. రు. ప్రజలకు త్వరితగతిన సేవలు అందిస్తూ.. ఆన్‌లైన్ సేవలను పూర్తిగా అందుబాటులోకి తెస్తే ప్రజల సమయం వృధా కాదని తెలిపారు. టెక్నాలజీ ఇంటిగ్రేషన్ జరిగితే పాలన సులభతరం అవుతుందని సూచించారు. వాట్సాప్ గవర్నెన్సు మనమిత్ర ద్వారా పౌరసేవలపై ప్రజలకు శిక్షణ ఇస్తున్నామని సీఎం తెలిపారు. మాన్యువల్ ఫైళ్లనేవి దాదాపు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రెండో రోజు కలెక్టర్ల సదస్సులో ఫైళ్లక్లియరెన్స్, అవేర్, డేటా లేక్ అంశాలపై సీఎం సమీక్షించారు. ఫైళ్లను త్వరగా క్లియర్ చేస్తే ప్రభుత్వ సేవలు మరింత త్వరగా అందుతాయని సీఎం అన్నారు. పాలనకు టెక్నాలజీ అనుసంధానించడంతోపాటు... హ్యూమన్ టచ్ కూడా ముఖ్యమని వ్యాఖ్యానించారు. 24 గంటల్లోపు ఈ–ఫైల్స్ డిస్పోజ్ చేసేలా మంత్రులు, అధికారులు శ్రద్ధ పెట్టాలని తెలిపారు. ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో అందరి పనితీరును ఎప్పటికప్పుడు నమోదు చేస్తూనే ఉన్నామని వెల్లడించారు. జిల్లాల్లో ఇ–ఆఫీస్ ద్వారా లేని ఫైల్స్ ఎన్ని ఉన్నాయో గుర్తించాలని సూచించారు. జిల్లా స్థాయిలో హెచ్ఓడీలు తప్పనిసరిగా ఈ–ఫైల్స్ మాత్రమే జనరేట్ చేయాలని ఆదేశించారు. ప్రజలకు సేవలందించే విషయంలో, మరింత మెరుగైన పాలనకు కలెక్టర్లు వినూత్నంగా ఆలోచించాలన్నారు. క్లియరెన్స్ రోజుల వ్యవధి నుంచి గంటల వ్యవధిలోకి రావడంపై సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు. క్లియరెన్స్‌లో వేగంగా ఉన్న మంత్రులు, కలెక్టర్లు, ఎస్పీలు,




సెక్రటరీలను సీఎం అభినందించారు. పెద్దమొత్తంలో ఫైళ్ల వచ్చినా సరాసరి 10 గంటల వ్యవధిలో డిస్పోజ్ చేసిన సీఎస్ సాయి ప్రసాద్‌కు సీఎం అభినందనలు తెలిపారు. అవేర్ సహా వాట్సాప్ గవర్నెన్సు వినియోగంపై కలెక్టర్లకు సీఎం సూచనలు చేశారు. ప్రభుత్వ నిబంధనలు, ప్రొసీజర్స్ సులభతరం కావాలన్నారు. కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఉంటే ఎంత టైమ్ వృధా అవుతుందో ఆలోచించాలని అన్నారు. ఇప్పటికే 29 లక్షల మందికి ట్రైనింగ్ ఇచ్చామని.. 90 శాతం ప్రభుత్వ సేవలు వాట్సాప్‌లో అందుబాటులో ఉన్నాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. డిసెంబర్ నాటికి అన్ని సేవలను వాట్సాప్‌లో అందించేలా చూడాలని ఆదేశించారు. మాన్యువల్ టచ్ పాయింట్ల వద్దకు వచ్చే ప్రజలకు వాట్సాప్ వినియోగాన్ని వివరించాలన్నారు. స్మార్ట్ ఫోన్లు లేని కుటుంబాలు 34 శాతంగా ఉన్నాయన్నారు. ఆన్‌లైన్ సేవల ద్వారా అవినీతితో పాటు దుర్వినియోగం కూడా తగ్గుతుందని చెప్పుకొచ్చారు. అవేర్ 2.0 నుంచి వచ్చే సమాచారాన్ని ఇంటిగ్రేట్ చేసుకుంటూ నిర్ణయాలు తీసుకోవాలని కలెక్టర్లకు సీఎం సూచించారు. పిడుగుల హెచ్చరికలను జారీ చేయటంలో ఇంకా పర్ఫెక్షన్ రావాలన్నారు. తుఫాన్ల హెచ్చరికల సమయంలో నేరుగా మొబైళ్లకే మెసేజ్‌లు పంపించాలని తెలిపారు. తుఫాన్ల హెచ్చరికలను స్వర్ణ గ్రామ, వార్డుల ద్వారా కూడా పంపించాలని అన్నారు. సీవీడ్ సాగుపై తీరప్రాంత జిల్లాల కలెక్టర్లు దృష్టి సారించాలని సూచించారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల్లో అక్రమ కట్టడాలపై దృష్టి సారించాలన్నారు. మున్సిపాలిటీలు, సెమి అర్బన్ ప్రాంతాల్లో ఎలాంటి అక్రమ నిర్మాణాలు లేకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలు చేశారు. అవేర్ సహా వాట్సాప్ గవర్నెన్సు వినియోగంపై కలెక్టర్లకు సీఎం సూచనలు చేశారు. ప్రభుత్వ నిబంధనలు, ప్రొసీజర్స్ సులభతరం కావాలన్నారు. ఆన్‌లైన్ సేవలను పూర్తిగా అందుబాటులోకి తెస్తే ప్రజల సమయం వృధా కాదని తెలిపారు. టెక్నాలజీ ఇంటిగ్రేషన్ జరిగితే పాలన సులభతరం అవుతుందని సూచించారు.
మాన్యువల్ టచ్ పాయింట్ల వద్దకు వచ్చే ప్రజలకు వాట్సాప్ వినియోగాన్ని వివరించాలన్నారు. స్మార్ట్ ఫోన్లు లేని కుటుంబాలు 34 శాతంగా ఉన్నాయన్నారు. ఆన్‌లైన్ సేవల ద్వారా అవినీతితో పాటు దుర్వినియోగం కూడా తగ్గుతుందని చెప్పుకొచ్చారు. అవేర్ 2.0 నుంచి వచ్చే సమాచారాన్ని ఇంటిగ్రేట్ చేసుకుంటూ నిర్ణయాలు తీసుకోవాలని కలెక్టర్లకు సీఎం సూచించారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల్లో అక్రమ కట్టడాలపై దృష్టి సారించాలన్నారు. మున్సిపాలిటీలు, సెమి అర్బన్ ప్రాంతాల్లో ఎలాంటి అక్రమ నిర్మాణాలు లేకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలు చేశారు.

## యూపిలో దారుణ ఘటన

### అత్యాచారం హత్య

### దుండగుడిని కాల్చి చంపిన పోలీసులు

**లక్నో,**

ఓ కామాంధుడిని ఉత్తర్ ప్రదేశ్ పోలీసులు కాల్చి చంపేశారు. ఏడేళ్ల బాలుడిపై హత్యాచారం కేసులో ఎన్‌కౌంటర్ చేశారు. పక్కా సమాచారంతో నిందితుడిని పట్టుకునేందుకు వెళ్లగా పోలీసులపై దుండగుడు కాల్పులకు తెగపడ్డాడు. ఆత్మరక్షణ కోసం పోలీసులు ఎదురుకాల్పులు జరపగా కామాంధుడు హతమయ్యాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం రేపుతోంది. మంగళవారం నాడు హర్దోయ్ జిల్లా మతియమౌలోని మొక్కజొన్న పొలంలో ఏడేళ్ల బాలుడి మృతదేహం లభ్యమైంది. చిన్నారిని అపహరించిన మెహనూర్ (32) అత్యాచారం చేశాడు. అనంతరం హత్య చేసి మృతదేహాన్ని అక్కడే పడేశాడు. ఈ నేరాన్ని లైంగిక దాడిగా కాకుండా డబ్బుల కోసం చేసిన కిడ్నాప్‌గా చిత్రీకరించేందుకు నిందితుడు ప్రయత్నించాడు. ఈ మేరకు దొంగిలించిన సిమ్ కార్డు సహాయంతో బాధిత కుటుంబానికి ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేశాడు. అయితే, వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మేరకు మెహనూర్‌పై రూ.50 వేల రివార్డును పోలీసులు ప్రకటించారు. అయితే, హర్దోయ్ జిల్లా మల్లావన్ ప్రాంతంలో నిందితుడు మెహనూర్ ఉన్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. అతన్ని పట్టుకునేందుకు స్థానిక పోలీసులు, స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ సంయుక్త బృందాలు రంగంలోకి దిగాయి. నిందితుడు ఉన్న ప్రాంతానికి చేరుకుని అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేశాయి. ఈ సందర్భంగా మెహనూర్ ఏకంగా పోలీసులపైకే కాల్పులకు తెగపడ్డాడు. కామాంధుడి దాడిలో సీనియర్ ఎస్ఓజీ అధికారి రాజేశ్ కుమార్ తీవ్రంగా గాయపడ్డారు. ఆత్మరక్షణ కోసం పోలీసులు కూడా ఎదురుకాల్పులు జరపగా.. మెహనూర్ ప్రాణాలు కోల్పోయినట్లు పోలీస్ సూపరింటెండెంట్ అశోక్ కుమార్ తెలిపారు. అతని మృతదేహం వద్ద రెండు తుపాకులు దొరికినట్లు వెల్లడించారు. నిందితుడిని కన్నౌజ్ జిల్లావాసిగా గుర్తించినట్లు చెప్పారు. అతనికి నేర చరిత్ర ఉందని.. పలు జిల్లాల్లో దాదాపు పన్నెండు కేసులు మెహనూర్‌పై నమోదైనట్లు ఎస్పీ అశోక్ కుమార్ వెల్లడించారు.

## పాపికొండలు యాత్రకు తాత్కాలిక బ్రేక్

**రాజమండ్రి**

రెండు తెలుగు రాష్ట్రాల పర్యాటకులకు అధికారులు సూచన చేశారు. గోదావరి నదిలో అత్యంత ఆదరణ పొందిన 'పాపికొండలు విహారయాత్ర' ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు జలవనరుల శాఖ ప్రకటించింది. ప్రస్తుతం పలు ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన అకాల వర్షాలు కురుస్తుండటంతో పర్యాటకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని పాపికొండలు యాత్రను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. వాతావరణ పరిస్థితులు మెరుగుపడి, పర్యావరణం అనుకూలించిన తర్వాతనే విహారయాత్రను పునరుద్ధరిస్తామని యంత్రాంగం వెల్లడించింది. యాత్ర పునఃప్రారంభానికి సంబంధించిన తదుపరి వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తామని, అప్పటివరకు పర్యాటకులు అధికారులకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా నదీ ప్రవాహంలో ప్రమాదాలు జరగకుండా ముందుజాగ్రత్తగా అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం

**అమరావతి,**

:రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు 17వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదం తెలిపింది. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 17వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టులు 39 వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించనున్నాయి. విశాఖపట్నంలో రిలయన్స్ సంస్థ రూ.1 లక్ష కోట్లతో భారీ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది.

## రైల్వేజోన్ ఏర్పాటుపై సిఎం చంద్రబాబు హర్షం

### చిరకాల స్వప్నం నెరవేరిందని ఎక్స్‌లో పోస్ట్

**అమరావతి,**

విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ గెజిట్‌ను విడుదల చేయడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ రైల్వే జోన్ ఏర్పాటు ద్వారా ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిందని తెలిపారు. మంగళవారం విశాఖపట్నం రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వ గెజిట్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా స్పందించారు. ఏపీ విజ్ఞప్తిని మన్నించి చరిత్రాత్మక గెజిట్‌ను విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోదీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. 2026, జూన్ 1వ తేదీ నుంచి విశాఖపట్నం కేంద్రంగా జోన్ అధికారిక కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయని సీఎం చంద్రబాబు వివరించారు. వాల్తేరు డివిజన్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా పలాస – ఇచ్ఛాపురం వంటి కీలక సెక్షన్లను విశాఖ డివిజన్‌లో విలీనం చేయడం ద్వారా ఉత్తరాంధ్ర రవాణా రంగం ముఖచిత్రాన్ని మారుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పాటైన విశాఖపట్నం డివిజన్, రాయగడ డివిజన్‌ల మధ్య సమన్వయంతో రైల్వే వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఏపీ సీఎం ఆకాంక్షించారు. రాష్ట్రాభివృద్ధికి.. ప్రత్యేకించి ఉత్తరాంధ్ర పారిశ్రామిక వృద్ధికి ఈ రైల్వే జోన్ ఏర్పాటు దోహదపడుతుందని సీఎం చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ఇదిలావుంటే విశాఖ రైల్వేజోన్ ఏర్పాటు రాష్ట్ర ప్రగతిపై కూటమి ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమని ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు అన్నారు. కొత్త రైల్వేజోన్‌తో రైళ్ల సంఖ్య పెరిగి కనెక్టివిటీ పెరుగుతుందన్నారు. రాయగడ డివిజన్ పరిధిలోకి కేకేలైన్ వెళ్లినా ఎలాంటి నష్టం ఉండదని తెలిపారు.

## రాజధాని ప్రాంతంలో మౌలిక వసతులు

### రైతుల సమస్యలకు తొలి ప్రాధాన్యం

### త్రీమెన్ కమిటీ సమవేశంలో నిర్ణయం

### కేంద్రమంత్రి పెమ్మసాని వెల్లడి

**అమరావతి,**

రాజధాని ప్రాంతంలో గ్రామీణ రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు కేంద్ర మంత్రి పెమ్మసాని తెలిపారు. మంత్రి నారాయణ, కమిషనర్‌లు, జాయింట్ కమిషనర్లు కూడా ఫీల్డ్ విజిట్‌లు చేపట్టాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నామన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాజధాని రైతుల సమస్యల పరిష్కారం కోసం సీఆర్డీఏ కార్యాలయంలో త్రీమెన్ కమిటీ సమావేశమైంది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. అనివార్య కారణాలు, అసెంబ్లీ సమావేశాల కారణంగా త్రీమెన్ కమిటీ సమావేశం కొంత ఆలస్యం అయ్యిందని తెలిపారు. కొత్తగా సీఆర్‌డీఏ కమిషనర్‌గా విజయరామరాజు బాధ్యతలు స్వీకరించారన్నారు. నేడు జరిగిన సమావేశంలో రాజధాని గ్రామాల సమస్యలపై కీలకంగా చర్చించామని, ఎన్‌ఎస్పీ ప్రభావిత బాధితుల ఇళ్ల సమస్యలపై చర్చించినట్లు చెప్పారు. ఎఫ్ఎస్ఐ అంశాలపై కూడా సుదీర్ఘంగా మాట్లాడామన్నారు. మరో 2–3 వారాల్లో రెగ్యులర్ మీటింగ్‌లు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. అంశాల వారీగా సమీక్ష చేయడంతో పాటు, పరిష్కారాలపై ఎప్పటికప్పుడు అప్డేట్లు ఇవ్వాలని అధికారులకు సూచించామని పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. రాజధాని అమరావతిలో రైతుల సమస్యలపై త్రీమెన్ కమిటీ, అధికారులు కలిసి చర్చించామని మంత్రి నారాయణ తెలిపారు. రోడ్లు, డ్రైన్‌లు, వాటర్, పార్కులు వంటి వాటిపై చర్చించామన్నారు. సీఆర్‌డీఏ కమిషనర్ కొత్తగా వచ్చారని.. ఆయన కూడా అన్ని గ్రామాలకు వెళ్లి, వారితో మాట్లాడితే క్లారిటీ వస్తుందని భావిస్తున్నారని తెలిపారు. గ్రామ గ్రామానికీ వెళ్తే ప్రజలు ఎక్కువగా వస్తారని.. సమస్యలు చెబుతారన్నారు. అప్పుడు అధికార యంత్రాంగానికి కూడా సమస్యలపై క్లారిటీ వస్తుందని మంత్రి నారాయణ వెల్లడించారు. పాలసీ ప్రకారమే అన్నీ అమలవుతాయని, ఎవరికీ మినహాయింపులు ఉండవని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

న్యూస్ వార్
వార్తా పత్రిక

# మంచి నీళ్లకు గోస పడ్డ విఠలాపూర్ లో మండు టెండల్లో గోదావరి జలాల కాలువ పారుతుంది

విఠలాపూర్ కు కాళేశ్వరం నీళ్లు వచ్చాయి. దసరా కు రైలు రాబోతుంది

అభివృద్ధి లో విఠలాపూర్ ఆదర్శం గా నిలుపుకున్నాం

చౌడాలమ్మ దయతో అన్నింటా.. అందరికి మంచి జరగాలి

చిన్నకోదూర్ మండలం విఠలా పూర్ గ్రామం లో జరిగిన చౌడాలమ్మ విగ్రహా ప్రతిష్ట కార్యక్రమం లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు





చిన్నకోదూరు మండలం విఠలా పూర్ గ్రామం లో చౌడాలమ్మ విగ్రహా ప్రతిష్ట కార్యక్రమం మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతు పదేళ్ల లో విఠలా పూర్ గ్రామ రూపు రేఖలు మారాయని, కాళేశ్వరం ప్రాజెక్టు లో భాగంగా రంగనాయక సాగర్ ద్వారా గ్రామం లోని అనంతమ్మ కుంటకు నీళ్లు ఇచ్చి జలహారతి పట్టిన నాటి నుండి నెటి వరకు కుంట ఎండుడు లేదు. 100 బోర్లు వేసిన నీళ్లు వచ్చే పరిస్థితి లేదు.మంచి నీళ్ల కు గోస పడ్డ విఠలా పూర్ గ్రామం మండు టెండల్లో కాలువల్లో గోదావరి జలాలు పారుతున్నాయి.ఆ నీళ్లతోనే బంగారం ల పంటలు పండుతున్నాయి.మూడు దిక్కుల మూడు పంటలు పండుతున్నాయి.గంగా పూర్ విఠలాపూర్ కి రూ. 7కోట్లతో డబుల్ రోడ్డు వేసుకున్నాము. రంగాయ్ పల్లి నుండి గోడౌన్ మీదుగా మాచాపూర్ రోడ్డు మంజూరు చేసుకున్నాం. గ్రామం లో అన్నీ అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నాం పార్క్ చేసుకున్నాం. బడి బాగు చేసుకున్నాం అన్నీ కుల సంఘాలకు భవనాలు కట్టుకున్నాం, గుడి కట్టుకున్నాం. బడి కట్టుకున్నాం అన్నీ బాగు చేసుకున్నామన్నారు.విఠలా పూర్ కు కాళేశ్వరం నీళ్లు తెచ్చిన దసరా కు రైలు కూడా తెస్తా. విఠలా పూర్ లో రైలు ఎక్కుతే హైదరాబాద్ , తిరుపతి కి పోవచ్చు.ఇలా గ్రామానికి అన్నీ చేసుకున్నాం అభివృద్ధి లో ఆదర్శంగానిలుపుకున్నామన్నారు.గ్రామం లో కూరగాయలు కూడా సాగు చేస్తున్నారని చాలా సంతోషమని చెప్పారు. చౌడాలమ్మ గుడి కి బోర్ వేపించిన గుడి కి మొత్తం బండలు వేపించిన ఆర్థిక సహాయం కూడా అందించినన్నారు.ఇలా అమ్మ దయ ఉంటే అన్నీ జరుగుతాయి. అమ్మ దీవెన తో భవిష్యత్ లో గ్రామాన్ని ఇంకా అభివృద్ధి చేసుకుందామన్నారు.ఈ సందర్భంగా యాదవ సంఘం సభ్యులు హరీష్ రావుని సన్మానించారు.

# నేటి నుండి ఘనంగా 74 అడుగుల శ్రీ చింతగుట్ట గరుడ ఆంజనేయ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమాలు

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని తిమ్మాయిపల్లి, కోనాయిపల్లి , కొండపాక మండలం లోని బందారం మూడు గ్రామాల శివారులో వెలసిన శ్రీ గరుడా ఆంజనేయ స్వామి దేవాలయంలో 74 అడుగుల ఆంజనేయస్వామి ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమాలు నేటి నుండి మూడు రోజులపాటు ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది అని వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఆలయ ధర్మకర్త బెజగం నర్మదా రవీంద్ర ప్రసాద్ తెలిపారు.ఈకార్యక్రమంలో మే 10వ తేదీన మొదటి రోజు ఆదివారం ఉదయం 7 గంటల 30 నిమిషాలకు గణపతి పూజ, పుణ్యా వచనం నందిముఖం ధ్వజరోహణం ,యాగశాల ప్రవేశం , వాస్తు క్షేత్రపాలక సర్వతో భద్ర మండల ఈశాన్య నవగ్రహ స్థాపన అగ్ని ప్రతిష్ట , తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు జరుగుతాయి, మే 11 న రెండవ రోజు సోమవారం ఉదయం 7.30 నిమిషాలకు గణపతి పూజ పంచ వ్యాఖ్య పుణ్య వచనం మండపస్థితి , ఆహ్వాయిత దేవత పూజానం, మన్యసూక్త హోమం ,నవగ్రహ హోమం ,స్థాపితం, మండలం తీర్థప్రసాద్ వితరణ కార్యక్రమాలు, చివరి రోజైనా మే 12 న మంగళవారం రోజు గణపతి పూజ, పంచ వాక్య పుణ్య వచనం, అష్టదశ కలశ, అభిషేకం, అలంకరణ , బలిదానం పూర్ణాహుతి ,అన్నదాన కార్యక్రమాలు, సాయంత్రం 4 .00 గంటలనుండి మూడు గ్రామాల్లో విగ్రహం ఒంటిపై మరియు గుర్రం రథం శోభాయాత్ర తో పాటు ,బైక్ ర్యాలీ దేవస్థానం నుండి కోనాయిపల్లి భాష గూడెం తిమ్మాయిపల్లి బంగారం నుండి దేవస్థానం వరకు పెద్ద ఎత్తున శోభాయాత్ర జరుగును కావున మూడు గ్రామాల ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ ధర్మకర్త బెజగం నర్మదా రవీంద్ర ప్రసాద్ కోరారు కోరారు. ప్రపంచంలోనే ఏకశిలపై హనుమాన్,గరుత్మంతుడు ఆలయం వందల సంవత్సరాల క్రితం ప్రపంచంలోనే ఏకశిలపై హనుమంతుడు, గరుత్మంతుడు సహజ సిద్ధంగా వెలసిన ఏకైక ఆలయంగా ప్రసిద్ధి చెందిన శ్రీ గరుడ ఆంజనేయ దేవాలయం, ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయం భక్తుల మొక్కిన మొక్కులు తీర్చే ఆలయంగా ప్రసిద్ధి. ఈ ఆలయానికి రాష్ట్రం నలుమూలల నుండి పెద్ద ఎత్తున భక్తులు రావడం జరుగుతుంది.

**తెలంగాణలోని అతిపెద్ద 74 అడుగుల గరుడ**










**ఆంజనేయ విగ్రహం**

ఈ ఆలయం లో ప్రత్యేకంగా తెలంగాణలోని మొట్టమొదటి 74 అడుగుల హనుమాన్ విగ్రహం నిర్మించి 1 సంవత్సరం క్రితం ప్రాణప్రతిష్ట చేయడం జరిగింది. ఈ చింతగట్టు గరుడా ఆంజనేయ ఆలయం సిద్దిపేట జిల్లాలో నే ఈ ఆలయం ఎంతో ప్రసిద్ధి పొందింది . తెలంగాణలోని వివిధ జిల్లాల నుండి భక్తులు పెద్ద ఎత్తున వచ్చి స్వామిని దర్శించడం జరుగుతుంది. కోరిన కోరికలు తీర్చే ఆలయంగా ప్రసిద్ధి పొందింది. ఈఆలయంలో శ్రీ గరుడ ఆంజనేయ స్వామి తోపాటు, శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం, కూడా బండ సొరికేలో వెలవడం జరిగింది.ఈ ఆలయంలో పూర్వం రోజుల్లో మునులు తపస్సు చేసేవారని గ్రామ పెద్దలు చెప్పుకుంటారు.ఈ ఆలయానికి క్షేత్ర పాలకునీ గా పెద్ద నాగుపాము ప్రతి అమావాస్య, పున్నమికి ఆలయంలో ప్రాంగణంలోకి రావడం జరుగుతుందని గ్రామ ఆలయ పెద్దలు చెప్తుంటారు. 41 రోజుల గా హనుమాన్ మాలధారణ స్వాములకు అన్నదాన కార్యక్రమాలు

ఈ ఆలయ ప్రాంగణంలో41 రోజులు హనుమాన్ దీక్ష చేపట్టిన స్వాములకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిరోజు 400 నుండి 500 వరకు స్వాములకు ఘనంగా అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ హనుమాన్ దీక్ష అన్నదాన కార్యక్రమంలో భక్తులు జిల్లాలోని అనేక గ్రామాల నుండి, వివిధ జిల్లాల నుండి హనుమాన్ భక్తులు పెద్ద ఎత్తున పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ఇప్పటివరకు దాదాపుగా 10000 మంది పైచిలుకు హనుమాన్ దీక్ష స్వాములకు అన్నప్రసాద్ వితరణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆలయ ధర్మకర్త నర్మద-రవీంద్ర ప్రసాద్ తెలిపారు. ఆలయ రూపురేఖలు మార్చేసిన భక్తుడు ధర్మకర్త బెజగం నర్మదా- రవీంద్ర ప్రసాద్ వందల సంవత్సరాల క్రితం మూడు గ్రామాల సరిహద్దులో చింతగుట్ట పైన వెలసిన శ్రీ గరుడా ఆంజనేయ దేవాలయం , శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాలను తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన బెజగం రవీంద్ర ప్రసాద్ భార్య డెలివరీ సమయంలో రవీంద్ర ప్రసాద్ తల్లిగా భాగ్యమ్మ కోడలు డెలివరీ మంచి జరగాలని ఆంజనేయస్వామికి ముడుపు కట్టడం జరిగింది. ముడుపు కట్టిన 15 సంవత్సరాల తర్వాత బెజగం నర్మదా రవీంద్ర ప్రసాద్ ఆలయానికి వచ్చి ఆలయ అప్పటి పరిస్థితులను గమనించి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించుకున్నారు. రవీంద్ర ప్రసాద్ స్నేహితుల సహకారంతో పరిచయస్తుల సహకారంతో ,పలువురు దాతుల సహకారంతో కోట్ల రూపాయలు వెచ్చించి ఆలయరూ రూపురేఖలను మార్చేశాడు. దీనితో ఆలయం ఎప్పుడు తెలంగాణలోనే ప్రసిద్ధి చెందిన హనుమాన్ దేవాలయంగా గుర్తింపు పొంది.

# ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేయాలి.....

- ప్రభుత్వం రైతు పక్షపాతి....

- మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు....




చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతి అని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ రావు స్పష్టం చేశారు. శనివారం కలెక్టరేట్లోని మీటింగ్ హాల్లో అదనపు కలెక్టర్ నగేష్,వ్యవసాయ, సివిల్ సప్లై, మార్కెటింగ్, ట్రాన్స్పోర్ట్, రెవెన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ధాన్యం చివరి గింజలకు కొనాలని, ధాన్యం తరలింపు ప్రక్రియలో ఆలస్యం అవుతుందని, రైస్ మిల్లులో హమాలీల సమస్యను పరిష్కరించుకోవాలని, ధాన్యం తరలింపు ప్రక్రియలో ఎందుకు అలసత్వం వహిస్తున్నారు తెలుపాలని అధికారులపైఆగ్రహించారు.రైతులు ధాన్యం తరలింపు పై రోడ్లపైకి వచ్చిన సంఘటన, ధర్నాలు చేసిన విధానం, రైతు పెట్రోల్ బాటిల్ తో రోడ్ల పైకి వచ్చారు ఇలాంటి సంఘటనకు ఎవరు బాధ్యులు అని ప్రశ్నించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనచేయాలన్నారు.తమది రైతు ప్రభుత్వమని, రైతు సమస్యలపై తప్పకుండా గళం ఎత్తుతామన్నారు. ముఖ్యమంత్రి ,మంత్రులు 24 గంటలు రైతుల కోసం అహర్నిశలు శ్రమిస్తున్నట్లు వివరించారు. తాను ప్రజలు, రైతులు ఎన్నుకుంటే వచ్చానని వారికోసం ఎవరినైనా ప్రశ్నిస్తానన్నారు. తక్షణమే అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలను స్పీడ్ అప్ చేయాలని అధికారులు ఆదేశించారు. అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ధాన్యం సేకరణ సజావుగా నిర్వహిస్తామని, హమాలీల సమస్యను పరిష్కరిస్తామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేపడతామన్నారు. నాలుగైదు రోజుల్లో మరింత స్పీడ్ అప్ చేసి రైస్ మిల్లుల వద్ద అన్ లోడింగ్ ప్రక్రియను సైతం త్వరిత గతిన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రాధికా భూపతి రాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# జగదాంబ సేవాలాల్ ఆలయ వార్షికోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉంది---- చింత ప్రభాకర్



కొండాపూర్ మండలం శివన్న గూడెం తండాలోని జగదాంబ సేవాలాల్ ఆలయ 5వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు తండా ప్రజలు, యువకులు లంబాడ సంప్రదాయ వస్త్రధారణతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో లంబాడ సంప్రదాయ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా తండాలో నెలకొన్న పలు సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించారు. సమస్యల పరిష్కారానికి తన పూర్తి సహకారం, మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. గత ఎన్నికల్లో తండా ప్రజలు తనకు మంచి మెజార్టీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేసుకుంటూ, తండా అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు. అలాగే జగదాంబ సేవాలాల్ ఆలయ అభివృద్ధికి కూడా తన వంతు సహాయం అందిస్తానన్నారు.జగదాంబ సేవాలాల్ ఆలయ వార్షికోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వినోద్, మండల పార్టీ అధ్యక్షుడు విఠల్, కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, దేవేందర్, మల్లేశం, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, యువకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త మైపాల్ రెడ్డి అన్న కొడుకు పెళ్లికి ముఖ్యఅతిథిగా సిద్దిపేట నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీ పూజల గోపి కృష్ణ విచ్చేసి వధూవరులను శుభాకాంక్షలు తెలపడం జరిగింది

# జనగణన-2027 విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి....- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.....

జనగణన-2027లో భాగంగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రజల్లో అవగాహనకల్పిస్తున్నామన్నారు. దేశ అభివృద్ధి ప్రణాళికలకు జనగణన అత్యంత కీలకమని తెలిపారు.మే 10, రాత్రి 12.00 వరకు సెల్ఫ్ ఎన్యుమరేషన్ ముగియనున్నందున ప్రతి ఒక్కరు సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకోవాలన్నారు.11 నుండి జనగణన ఇంటింటి సర్వే ఉంటుందని ప్రతి ఒక్కరు సహకరించాలనితెలిపారు.ప్రజలు స్వయంగా తమ కుటుంబ వివరాలను ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునే విధానమే సెల్ఫ్ఎన్యుమరేషన్ చేసుకోవాలన్నారు.ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, వనరుల పంపిణీ, అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనలో జనగణన సమాచారం కీలక పాత్ర పోషిస్తుందని వారు పేర్కొన్నారు.ప్రజలు సరైన వివరాలను నమోదు చేసి జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.జిల్లా జనాభా ప్రతిపాదికన నిధులు కేటాయించడం లో కూడా జనగణనఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరు ఈ జనగణనను తప్పనిసరిగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకోవాల్సిందిగా వారు పేర్కొన్నారు.

# ఎంపీ వద్దిరాజు నూతన వధూవరులకు ఆశీస్సులు

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు ఆకాంక్ష-నిఖిల్ రెడ్డిలకు తన ఆశీస్సులు అందజేశారు.ఉంద్యాల హన్మంతరెడ్డి-వసంత దంపతుల ఏకైక కుమార్తె ఆకాంక్ష పెళ్లి లొంకల్ పల్లి వాస్తవ్యులు లింగరెడ్డిగారి శ్రీధర్ రెడ్డి-రజిత దంపతుల ఏకైక కుమారుడు నిఖిల్ రెడ్డితో శనివారం ఘనంగా జరిగింది.హైదరాబాద్ శంషాబాద్ మైఫేర్ కన్వెన్షన్ హాలులో జరిగిన ఈ పెళ్లికి ఎంపీ రవిచంద్ర హాజరై అక్షింతలు వేసి నూతన వధూవరులు ఆకాంక్ష-నిఖిల్ రెడ్డిలను ఆశీర్వదించారు, వారి తల్లిదండ్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,